


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 16 ఆదివారం సంపుటి : 29 సంచిక : 63

# రాష్ట్ర అభివృద్ధి.. సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పునరంకితం

## - రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి



అగ్ని న్యూస్,ఒంగోలు (మార్చి 15):

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పునరంకితమైందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల శ్రీ వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం ఉదయంకొండపి నియోజకవర్గం, కొండపి మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ లో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం- పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించండి అనే థీమ్ తో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్ ర్యాలీ కార్యక్రమంలో మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి పాల్గొని ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ స్వర్ణాంధ్ర -2047 పై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఉప ముఖ్య మంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖామంత్రి పల్లె సీమను అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి గ్రామా సభలు నిర్వహించి పల్లె పండుగ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పునరంకితమైందన్నారు. నేడు కూటమి పాలనలో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నామన్నారు. గత వైసిపి పాలనలో గ్రామాల్లో చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలు దర్శనమిచ్చేవని, నేడు పంచాయతీల ద్వారా గ్రామాల్లో చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ పంచాయతీలో సుమారు 60 లక్షల రూపాయలకు పైబడి 2లో

## వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలి



### - జిల్లా కలెక్టర్ ను సుంకేసుల గ్రామస్తుల తో కలిసి కోరిన ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 15): వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలు,సుంకేసుల గ్రామస్తులు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్‌తో కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. గెజిట్ నోటిఫికేషన్ లో ఉన్న జాబితా ప్రకారం వరుస క్రమంలో పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు.గెజిట్ లో ఉన్న ప్రతి ఒక్కరికి ప్యాకేజీ మంజూరు చేయాలని, ముంపు గ్రామాల పునరావాస కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరారు.అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ప్యాకేజీ ఇవ్వాలని,అర్హత ఉండి సర్వేలో మిస్సింగ్ అయిన ఫ్యామిలీ లను గెజిట్ లో చేర్చాలని కోరారు. 2996 గాను 2148 కుటుంబాలకు 2లో

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా ప్రజలందరూ తమ వంతు బాధ్యత వహించాలి



### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

అగ్ని న్యూస్,ఒంగోలు(మార్చి 15): సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా ప్రజలందరూ తమ వంతు బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు జీరో వేస్ట్ మార్కెట్ల ఆవిష్కరణ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఆమె కోరారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛత దివస్ లో భాగంగా ఒంగోలు నగరంలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులు డి.జనార్ధన రావు, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆమె పాల్గొన్నారు. తొలుత దక్షిణ బైపాస్ రోడ్డులోని జిల్లా ట్రెజరీ కార్యాలయం సమీపంలో జాతీయ రహదారి 2లో

## ప్లాస్టిక్ వాడకం ఆపాలి



### - ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి
### - ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 15): పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్లాస్టిక్ వాడకం వలన ఇటీవల కాలంలో క్యాన్సర్ వ్యాధితో పలువురు మరణించారని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని జూట్, క్లాత్ బ్యాగులు, సంచులు వాడి ప్లాస్టిక్ కారకాలను తగ్గించేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని మార్కాపురం పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు 2లో

## రాష్ట్ర అభివృద్ధి.. సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పునరంకితం

మొదటి పేజీ తరువాయి

సిమెంటు రోడ్ల నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో నెలలో ప్రతి మూడో శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు స్వచ్ఛందంగా పరిసరాలు శుభ్రపరుచుకోవడం జరుగుచున్నదని, అలాగే ప్రజలు మన ఇల్లు, మన వీధి, మన గ్రామం అన్నట్టు పరిసరాలుశుభ్ర పరుచుకోవాలని మంత్రి పిలుపు నిచ్చారు.సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ ని నిషేదిద్దాం,ప్రాణాలు కాపాడుకుందాం అనే నినాదాన్ని ప్రజలంతా పాటించాలని, క్లీన్ కొండపి లక్ష్యంతో కొండపి ప్రజలు స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రతినెలా ఒకటవ తేదీ పింఛన్లు ఇస్తున్నామని,గత వైసీపీ పాలనలో ఒక్క నెల పింఛన్ తీసుకోకపోతే ఆ తర్వాత నెల నుంచి వారికి పింఛన్ కట్ అయ్యేదని, నేడు కూటమి పాలనలో రెండు నెలలు పింఛన్ తీసుకోకపోయినా సరే మూడోనెల అన్ని కలిపి ఇస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో 2029 నాటికి అందరికీ గృహనిర్మాణం అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలు, బీసీ లబ్దిదారులకు రూ.50వేలు, ఎస్టీ లబ్దిదారులకు 75 వేలు, పీవీటీజీ లబ్దిదారులకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక సహాయం అందిస్తోందని, గృహ నిర్మాణ లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హౌసింగ్ పెండింగ్ బిల్లులు పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు చెల్లిస్తున్నామని మంత్రి అన్నారు. జాలపాలెం రోడ్డులో డంప్ చేసిన చెత్తను పరిశీలించి మంత్రి స్వయంగా ప్రొక్లైనర్ నడిపి చెత్తను ట్రాక్టర్ లో లోడ్ చేసారు. ఈ పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకట నాయుడు, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాస ప్రసాద్,తహసీల్దార్ మురళీ, ఎంపిడిఓ రామాంజనేయులు, మండల అధికారులు,ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

ఆర్ అండ్ ఆర్ ప్యాకెజ్ మంజూరై మిగిలిన 848 పిడిఎఫ్ పెండింగ్ అవార్డులను పూర్తి చేయాలని,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, నష్టపరిహారం తదితర విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. పార్టీల కతీతంగా పక్షపాత ధోరణితో కాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత వరుస క్రమంలో ఇవ్వాలని, సుంకేసుల గ్రామస్తులు ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ద్వారా సుంకేసుల గ్రామ సర్పంచ్ గుద్దెపోగు రమేష్ , నాయకుల ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ను శనివారం కలిశారు వారిలో ఎమ్మెల్యే వెంట వైసీపీ మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ భర్తకోటకొండ కోటేశ్వరరావు, వార్డ్ నెంబర్ మల్ల పెద్దగాలిం, మాజీ సర్పంచి మోటకట్ల అక్కిరెడ్డి, నాయకులు ఆవుల నాగిరెడ్డి,ఏరువ సహదేవుడు సానికొమ్ము పుల్లారెడ్డి, ఆవుల శ్రీనివాసరెడ్డి, గుర్రం ముత్యాలయ్య,రేల రమణారెడ్డి, భోగెం రామకృష్ణుడు, తంగిరాల ఆవులయ్య, భూతపాటి రామయ్య, మండ్లా రామయ్య, గుర్రం నడిపి అల్లూరయ్య,చిన్న మస్తాన్, నాసర్ రెడ్డి, అంజి నరసింహులు తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ వాడకం ఆపాలి

మొదటి పేజీ తరువాయి

ప్రతి ఒక్కరు పాటించాలని మార్కాపురం పట్టణంలో శనివారం పురవీధుల్లో తిరిగి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఒకసారి వాడి పడేసే ఈ ప్లాస్టిక్ వాడరాదని ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకం వలన అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. దీనిపై అవగాహన చేయాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు.ఆ దిశగా ప్రభుత్వం కూడా అడుగులు వేస్తుందని తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు, కూటమి నాయకులు వక్కల గడ్డ మల్లికార్జున, మాజీ ఏఎంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీను, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, మాలపాటి వెంకటరెడ్డి, పివి కృష్ణారావు, పఠాన్ ఖాన్, పిన్నిక శివకుమార్ యాదవ్, బాబి, గులాం, మస్తాన్, తడికమళ్ల బాలుడు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా ప్రజలందరూ తమ వంతు బాధ్యత వహించాలి

మొదటి పేజీ తరువాయి

వెంట మొక్కలను వీరు నాటారు. అనంతరం పి.టి.సి. రోడ్డు లోని ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏ.బి.సి. సెంటర్ ప్రాంగణంలో వ్యర్థాలతో ఆకర్షణీయంగారూపొందించిన పార్కును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆ ప్రాంగణం మొత్తాన్ని వీరు కలియ తిరిగి ఆసక్తిగా పరిశీలించారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ చేస్తున్న విధానాన్ని వైద్యుల ద్వారా తెలుసుకున్నారు. చివరగా కొత్త కూరగాయల మార్కెట్లో మెప్మా మహిళలకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి బట్టతో, జ్యూట్ తో చేసిన సంచుల వినియోగాన్ని పెంచేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు ఇతర వ్యర్థాలను కూడా సుందరీకరణ దిశగా వినియోగించుకునేలా దృష్టి సారించినట్లు తెలిపారు. ఒంగోలు నగరంతో పాటు జిల్లాలోని అన్ని మార్కెట్ల లోనూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి జీరో వేస్ట్ మార్కెట్లు గా వాటిని తీర్చిదిద్దడం పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కూరగాయల వ్యర్థాలను కూడా కంపోస్టు గా మారుస్తామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంలో మహిళలు, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల లోని వారు చురుకైన పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు.శాసనసభ్యులు మాట్లాడుతూ పరిశుభ్రమైన ఒంగోలు ఆవిష్కరణ లక్ష్యంగా చర్యలు చేపట్టామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు నగరంలో గ్రీనరి పెంచుతున్నామని, ప్లాంటేషన్ కు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.తద్వారా ప్రజల ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ పై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ బ్యాగుల విక్రయాలపై భారీగా జరిమానాలు విధిస్తామన్నారు.మేయర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చట్టం ఉన్నదని, ప్రజలు కూడాసహకరించాలని కోరారు. క్లీన్ అండ్ గ్రీన్ పర్యావరణం కోసం ప్రతినెలా ప్రత్యేక ఇతివృత్తంతో రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. వీటిపై ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలని మేయర్ సూచించారు.కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చర్యలను వివరించారు. చికెన్, మటన్ కోసం దుకాణాలకు వచ్చే ప్రజలు ప్లాస్టిక్ కవర్లు కాకుండా ప్రత్యేకంగా స్టీల్ బాక్సులు తెచ్చుకుంటే వారికి కేజీ ధరలో ఐదు రూపాయలు చొప్పున తగ్గిస్తామని దుకాణదారులు ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు.పర్యావరణాన్ని, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడము కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరంపై డిగ్రీ చదువుతున్నశ్రావ్య అనే విద్యార్థి చెప్పిన మాటలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను ఈ దిశగా ఆలోచింపచేసాయి.అనంతరం మెప్మా మహిళలకు, మార్కెట్లో సరుకులు కొనుగోలు కోసం వచ్చిన ప్రజలకు జ్యూట్, బట్టతో చేసిన బ్యాగులను వీరు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, మెప్మా పి.డి. శ్రీహరి, స్థానిక ప్రజా ప్రతినిధులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎరిక్షన్ బాబు






అగ్ని న్యూస్,దోర్నాల (మార్చి 15): పట్టణంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయంగా చీపురు పట్టి రోడ్లను,వీధులను శుభ్రపరిచారు. నటరాజ్ సెంటర్ లో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రజలకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ ను నిషేధించాలని, గుడ్డ సంచులను వాడాలని పిలుపునిచ్చారు. తడిచెత్త, పొడిచెత్త వేరుగా చేసి అందుబాటులో ఉన్న చెత్త కుండీలలో వేయాలన్నారు. మన పరిసరాలను మనమే శుభ్రపరచు కోవాలని ఎరిక్షన్ బాబు తెలిపారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, పారిశుధ్య కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.






# పది పరీక్షలలో చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే చక్కటి ఫలితాలు



**- జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కాళంరాజు వేణుగోపాల్**

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 15): ఈనెల 17 వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10 వ తరగతి పరీక్షలకు అధికారులు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులు సంవత్సరం నుండి సమాయత్తమవుతున్నారు. ఎంత చదివినా తీరా పరీక్ష రోజు వచ్చేసరికి ఎక్కువ మంది పిల్లలు తెలియకుండానే టెన్షన్ పడడం తప్పనిసరి. అలా భయపడకుండా ఆత్మవిశ్వాసంతో రాస్తే మంచి మార్కులు సాధించవచ్చని దానికి తోడు తొందరపాటు వలన లేదంటే కొంత నిర్లక్ష్యం వలన కొన్ని తప్పులు చేయడం చివరలో ఇబ్బంది పడడం చూస్తుంటాం. తల్లిదండ్రులు విద్యార్థులు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయవచ్చు. అలాగే పరీక్ష రాసేటప్పుడు విద్యార్థులు చేసే చిన్న చిన్న పొరపాట్ల వల్ల మార్కులు తగ్గే ప్రమాదం ఉంటుంది అలాంటివి జరగకుండా ఈ క్రింది జాగ్రత్తలు పాటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు.

పదవ తరగతి పరీక్షలు 17 వ తేదీ నుండి ప్రారంభం అవుతుండగా ఎక్కువ మంది విద్యార్థుల్లో ఆందోళన మొదలవుతుంది. మొదటిసారి పబ్లిక్ పరీక్షకు హాజరవుతుండడం వల్ల ఒక రకమైన భయం వెంటాడుతుంది. ఆ భయం లో కొన్ని తప్పులు చేస్తుంటాం.

ఇప్పటికే హాల్ టికెట్స్ తీసుకున్న విద్యార్థులు దానిని భద్రంగా దాచుకుని పరీక్షకు తప్పనిసరిగా తీసుకు వెళ్లాల్సి ఉంటుంది లేదంటే అక్కడ గందరగోళం అయి దాని ప్రభావం పరీక్ష మీద పడుతుంది.

ప్రతి విద్యార్థి తప్పక గుర్తుంచుకోవాల్సిన విషయం హాల్ టికెట్ లేనిదే పరీక్ష హాల్లోకి అనుమతి ఉండదు. అలాగే సరిపడిన పెన్నులు, స్కేలు, కర్చీఫ్, ప్యాడ్ లాంటివి మర్చిపోవద్దు. అలాగే డిజిటల్ వాచీలు క్యాలిక్యులేటర్లు లాంటి వాటికి అనుమతి ఉండాలని గుర్తుంచుకోవాలి.

ఇక పరీక్ష హాల్ సెంటర్ వీలైతే ముందు రోజు ఒకసారి చూసుకుని సంసిద్ధులు కావాలి. ఇంటి నుండి ఎంత దూరం ఎంత సేపు పడుతుంది అని ఒక అంచనా వేసుకుంటే మొదటి రోజు ఎటువంటి ఇబ్బంది ఉండదు.

పరీక్ష సెంటర్ కు వీలు చూసుకుని కొంచెం ముందే చేరేలా ప్లాన్ చేసుకోవాలి. ప్రభుత్వం వారు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణానికి అవకాశం ఇచ్చారు అవసరమైన వారు ఉపయోగించుకోవచ్చు.

ఒకసారి సెంటర్ కు పోయిన తర్వాత మీ రూమ్, మీ సీటు, మీ హాల్ టికెట్ చూసి చెక్ చేసుకుని కూర్చోండి. ఎక్కువగా ఆలోచించకుండా తోటి వారిని వీలైతే చిరునవ్వుతో పలకరించండి పక్కవారితో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాదగా మెలగండి. దానివల్ల కొంత ఉపయోగం అంతకుమించి మానసిక ఉపశమనం.

మీ ఆన్సర్ షీట్ ఇవ్వగానే అన్నిటికి చక్కగా మార్జిన్స్ కొట్టేసుకోండి తర్వాత టైం వేస్ట్ కాదు. ఓఎంఆర్ షీట్ లో తొందరపడి ఏదేదో చేసి తర్వాత బాధపడుతూ కూర్చోకుండా కొద్దిసేపు ఎదురు చేసి మీ ఇన్విజిలేటర్ సహాయంతో చక్కగా మీ వివరాలు ఇవ్వండి.

నీకు 24 పేజీల బులెటిస్ ఇస్తారు దాదాపు అదే సరిపోతుంది ఒకవేళ సరిపోకపోతే 12 పేజీల బులేటిస్ ఇస్తారు. ఇది అడిగి ఇప్పించుకోండి.

ఎక్కువమంది విద్యార్థులు ప్రశ్నాపత్రం ఇచ్చిన ఐదు నిమిషాల్లోనే జవాబులు రాయడం స్టార్ట్ చేస్తారు. అలా చేయకూడదు. ముందుగా ప్రశ్నల్ని పూర్తిగా చదవాలి. తర్వాత అడిగిన ప్రశ్నకు ఎన్ని మార్కులు, జవాబు ఎంత మేర రాయా లో ముందుగానే నిర్ణయించుకుని మొదలు పెట్టాలి.



ప్రశ్నాపత్రంలో సరైన సమాధానం రాయగలమన్న నమ్మకం ఉన్న ప్రశ్నలు నంబర్లను ముందుగా జవాబు పత్రంలో టిక్ చేసుకోవాలి. వాటిలో ఏ ప్రశ్నకు సమాధానం సులభంగా రాయగల రో వాటిని మొదటగా రాయాలి.

కఠిన ప్రశ్నలను చూసి టెన్షన్ పడే కంటే తేలికైన ప్రశ్నలకు చక చక సమాధానాలు రాయ డం తద్వారా సమయం సద్వినియోగం అవుతుంది.

## ఎట్టి పరిస్థితుల్లోనూ షార్ట్ కట్ భాషను వాడవద్దు.

ఆన్సర్ షీట్ లో మీరు రాసిన ప్రతి జవాబు ప్రశ్న సంఖ్యను వీలైతే సెక్షన్ ను ప్రత్యేకంగా ఎడమవైపు మార్గంలో తప్పకుండా రాయాలి ప్రశ్నల నంబర్లను తప్పుగా రాయడం మరిచిపోవడం వంటివి చేయకూడదు అన్ని జవాబులు రాశాక మరోసారి జవాబులు వాటికి ప్రశ్న నంబర్లు రాశారో లేదో ఒకసారి చెక్ చేసుకోవడం చాలా ముఖ్యం.

తప్పుగా రాసినప్పుడు ఇష్టం వచ్చినట్లు కొట్టి వేయకుండా దానిపై ఒక గీత గీయడం లేదంటే రౌండ్ చుట్టడమో చేసి దాని పక్కనే తిరిగి రాయడం ఉత్తమం.

అదనపు బులిటేస్ తీసుకుంటే దానిమీద మీ హాల్ టికెట్ నెంబర్ వేసి దాన్ని మెయిన్ ఆన్సర్ షీట్ కి అటాచ్ చేయడం మర్చిపోవద్దు.

పేజీలకు పేజీలు రాయాలని చూడకుండా మార్కులకు తగ్గట్టు ప్రశ్నలకు జవాబులు రాసేలా జాగ్రత్త పడండి. పెద్దపెద్ద అక్షరాలతో మరీ ఎక్కువ మార్జిన్ వదిలేసి ఎక్కువ పేజీలు నింపాలని చూస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదు.

చివరలో అంతా రాయడం అయిపోయాక ది ఎండ్ రాసి మీ ఇన్విజిలేటర్ తో సంతకం చేయించుకోవాలి చివరి నిమిషం వరకు రాస్తూనే ఉండకూడదు 10 15 నిమిషాల ముందే పరీక్ష రాయడం పూర్తిచేసి జవాబు పత్రాన్ని మళ్లీ ఒకసారి చెక్ చేసుకునేలా ప్లాన్ చేసుకోండి. తద్వారా ఏదైనా మర్చిపోయినా తప్పు చేసినా సరిదిద్దుకునే అవకాశం లభిస్తుంది. పరీక్షల టైంలో ఆత్మవిశ్వాసంతో నేను బాగా రాస్తాను అనే భావనతో ఉండడం చాలా ముఖ్యం. అనవసర వ్యాపకాల్లో తలదూర్చకుండా చదువు విషయాలపై ఆసక్తి చూపాలి. ఆహారం నిద్ర విషయంలో నిర్లక్ష్యం చేయవద్దు. రాత్రులు ఎక్కువగా మేల్కొని చదవడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ. సమయపాలనతో పరీక్షల్లో విజయం సాధ్యం ఇంకా ప్లానింగ్ తప్పనిసరి సానుకూల ఆలోచనలతోటే మనసు ఉల్లాసంగా ఉంటుంది అప్పుడే మంచి ఫలితాలు సాధించగలం.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## తడి చెత్తను ఎరువులుగా మలచి జగతికి మేలు చేద్దాం



- ప్లాస్టిక్ కవర్స్ నిషేధించి కాటన్ కవర్స్ వాడకాన్ని పెంచాలి
- చెత్త వనరుల కేంద్రం వద్ద చెత్తను వేసి పర్యావరణ అభివృద్ధికి దోహద పడాలి
- డిఎల్ పి ఓ వై భాగ్యవతి



అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 15): స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా గొల్లపల్లి పంచాయితీ లో శనివారం స్వచ్ఛ గ్రామ సభ ఇంచార్జ్ ఈపిఓఆర్డీ సుభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం కు మార్కాపురం స్పెషల్ ఆఫీసర్ డిఎల్పిఓ వై భాగ్యవతి స్వచ్ఛ గ్రామ సభకు విచ్చేసి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ దివస్ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామం గా పరిశుభ్రంగా చేయటమే ధ్యేయం గా కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందని అన్నారు. తర్లుపాడు మండలం లో అన్ని పంచాయితీలలో గొల్లపల్లి గ్రామాన్ని ఎంపిక చేసారని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని అందుకు గ్రామ ప్రజల సహకారం అవసరం అని తెలిపారు. చెత్త వనరుల కేంద్రం ద్వారా ఆదాయ వనరులను సృష్టించాలని అన్నారు. హరిత రాయబారుల ద్వారా చెత్తను సేకరించి చెత్త వనరుల కేంద్రం వద్ద తడి పొడి చెత్తను వేరు చేసి ఎరువును తయారు చేసి ఆదాయ వనరులు సృష్టించవచ్చు అని అన్నారు. అంతే కాకుండా ప్లాస్టిక్, ఇనుము, పనికి రాని వస్తువులను వేరు చేసి అమ్మటం ద్వారా పంచాయితీ కి ఆదాయం వస్తుందని ఆ ఆదాయం తో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు అని అన్నారు. అనంతరం ఇంచార్జి ఈపిఓఆర్డీ సుభాకర్ మాట్లాడుతూ హరిత రాయబారుల ద్వారా రిక్షా గ్రామం లో తిరుగుతుందని అందరు చెత్త ను తడి పొడి చెత్తను వేరు చేసి వేయాలని గ్రామ ప్రజలను కోరారు.ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా క్యాన్సర్ వంటి రోగాల భారిన పడుతున్నామని క్రమ క్రమేన ఆహారంలో మన శరీరం లో చేరి అనారోగ్య భారిన పడే అవకాశం ఉందని అన్నారు. గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డిఎల్పిఓ వై భాగ్యవతి ప్లాస్టిక్ ను నిషేదించాలని గ్రామం లో జూట్ సంచులను పంచారు. అనంతరం చెత్త వనరుల కేంద్రం వద్ద వర్మీ కంపోస్ట్ ఎరువులు తయారు చేసేందుకు వాన పాములను వదిలి వర్మీ కంపోస్ట్ ఎరువులు తయారీని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి శ్వేత, కాలంగి శ్రీనివాసులు, పిన్నిక శంకర్, షఫీ,సర్పంచ్ కె సుబ్బ లక్ష్మమ్మ, గ్రామ పెద్దలు ఎక్కంటి రామిరెడ్డి, కోటిరెడ్డి, నారాయణ రెడ్డి రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జై శ్రీరామ్... శ్రీ రామ నామ స్మరణ తో మార్మోగిన వీధులు

### - పెద్ద ఎత్తున హాజరైన మహిళలు చిన్నారులు...

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 15): జైశ్రీరామ్ అంటూ నినాదాలు... పట్టణంలో రామదండు కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. వేలాదిమంది ప్రజల సమక్షంలో జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకుంటూ పట్టణ పురవీధులలో శ్రీరామరామ రమేతి అంటూ సీతమ్మ వార్ల విగ్రహ ప్రచారాన్ని చేపట్టారు. పట్టణంలోని స్థానిక రాములవారి ఆలయం నుండి రామదండు కార్యక్రమం ప్రారంభం అయింది. మండలానికి చెందిన ప్రజలు చిన్నారులతో సహా స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని చేపట్టారు. పడమటి బజార్ లో గల సీతారాముల ఆలయం నుండి జరిగిన కార్యక్రమంలో అడుగడుగున రామదండు కార్యక్రమాన్ని నిలువుదల చేస్తూ స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజల సమక్షంలో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. కేవలం పావు కిలోమీటర్లు ఉన్న పట్టణ ప్రధాన రహదారికి శ్రీరామ దండు కార్యక్రమాన్ని రెండు గంటలు పట్టణపుర వీధి ప్రజలు కార్యక్రమాన్ని చేపట్టాలంటే ఏమేరా ప్రజలు కార్యక్రమానికి హాజరై స్వామి వారిని ఆరాధించారు అర్థం చేసుకోవచ్చు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ఎటువంటి ఎటువంటి ఇబ్బందులు లేకుండా శ్రీరామ దండు నిర్వాహకులు తగిన చర్యలు ముందస్తుగానే చేపట్టి ఉన్నారు. ఏ ఒక్కరికి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తీర్థ ప్రసాద వినియోగం చేపడుతూ శ్రీరామ దండు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు.

## ప్లాస్టిక్ విముక్త సమాజం కోసం ప్రయత్నిద్దాం




అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 15): కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ,సైన్సెస్ ఎన్ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూపర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలని, పునర్వినియోగ సాధనాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములం కావాలని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావం వలన ప్లాస్టిక్ నేలలో కలిసేందుకు సంవత్సరాల తరబడి పడుతుందని, ఇది భూగర్భ జలాలను కలుషితం చేయడంతో పాటు మానవుల ఆరోగ్యం, పశు పక్ష్యాదులకు హాని కలిగిస్తుందన్నారు. వర్షా కాలంలో ప్లాస్టిక్ కారణంగా నీటి నిలువుదల ఏర్పడి కిడ్నీ వాతావరణ పరిస్థితులను ప్రభావితం చేస్తుందని, తెలిపారు. ప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో తాటి ఆకులు, జ్యూట్ బ్యాగులు, వస్త్ర సంచులను ఉపయోగించాలని, ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించకుండా మట్టి,కంచు, ఉక్కు, గాజు పాత్రలను వాడాలని తెలిపారు ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించేందుకు విద్యార్థులు, గ్రామస్తులు కలిసి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు, విద్యార్థులు, అధ్యాపకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్ తరపున ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ కోసం విద్యార్థులు సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో ఎట ప్రభాకర్, అనిల్ కుమార్,పి.అనిల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జాబ్ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## - సిఐ ప్రభాకర్ రావు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (మార్చి 15): జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు యర్రగొండపాలెం సర్కిల్ పరిధిలో నిర్వహించనున్న జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత అంతా సద్వినియోగం చేసుకోవాలని యర్రగొండపాలెం సిఐ సి హెచ్. ప్రభాకర్ రావు కోరారు.శనివారం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత తమ కాళ్ళపై తాము స్వచ్ఛందంగా నిలబడాలి అన్న ఆకాంక్ష తోనే జిల్లా ఎస్పీ ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అన్నారు.పీవీఎస్ఆర్ గ్రూప్స్ సీఈవో పామర్తి గోపీచంద్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. పదవ తరగతి నుండి ఉన్నత విద్యను అభ్యసించడం తో పాటు వివిధ టెక్నికల్ కోర్సులు పూర్తి చేసిన వారంతా ఈనెల 16 న జరగనున్న జాబ్ మేళా కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. అదేరోజు వివిధ కంపెనీల ఆధ్వర్యంలో ఆయా కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు అన్నారు. సర్కిల్ పరిధిలోనిఎర్రగొండపాలెం, పుల్లలుచెరువు, పెద్దారవీడు, పెద్ద దోర్నాల మండలాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సిఐ కోరారు.

# ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి




అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 15): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శనివారం ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో శైలేంద్ర కుమార్, ఎంపీడీవో జాన్ సుందరం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అధికారులు, ఉద్యోగులందరి చేత స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను ఎంపీడీవో జాన్ సుందరం చేయించారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటిదగ్గర, పనిచేసే చోట శుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందామంటూ ఎంపీడీవో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా మండలంలోని 19 పంచాయితీల ని శుభ్రం చేస్తున్నామన్నారు. గ్రామాలలోని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్డి కే జి ఎస్ రాజు,హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మల్లారెడ్డి,ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ సింప్లిసిటీ..!



- సైకిల్ పై వచ్చి కార్యక్రమంలో పాల్గొన్న సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్

అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 15): మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ పాలనలో తనదైన మార్క్ వేస్తున్నారు. పనితీరు తో ప్రజలను ఫిదా చేస్తున్నారు. డివిజన్ అభివృద్ధి కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం ఆయన పని చేస్తున్న తీరు స్థానిక ప్రజల మన్ననలు పొందుతోంది. నిత్యం ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీ బిజీగా ఉంటూ ప్రజలకు అధికారులకు అందుబాటులో ఉంటున్నారు సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్. ఇక ఇంతకు ముందు సబ్ కలెక్టర్ లకు భిన్నంగా, ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతూ నూతన కార్యక్రమాలు చేపడుతూ మార్కాపురం డివిజన్లో తనదైన ముద్ర వేస్తున్నారు .సాధారణ పౌరుడిలా మార్కాపురం లో జరుగుతున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ఇంటి నుండి నేరుగా సైకిల్ పైవెళ్ళిన సబ్ కలెక్టర్ త్రివినాగ్... ఆయన సింప్లిసిటీ అదుర్స్ అని సోషల్ మీడియా లో కామెంట్స్ వస్తున్నాయి.

# విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులు పంపిణీ



అగ్నిన్యూస్,మార్కాపురం (మార్చి15): వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో రాయవరం కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల నందు ఐతా శ్రీనివాసులు సహకారముతో (వీరి కుమారుడు అవినాష్ వివాహ సందర్భమున ఎగ్జామ్ ప్యాడ్స్, పోలేపల్లి సాయి శ్రీనివాస్ సహకారముతో పెన్నులను విద్యార్థులకు అందిచడము జరిగింది. వాసవి విజన్ క్లబ్ సభ్యులు విద్యార్థులకు పరీక్షలను గూర్చి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమమునకు అధ్యక్షులు లింగం పూర్ణచంద్రరావు, సెక్రటరి మోటపోతుల కిషోర్ కుమార్, గవర్నర్ గంగిశెట్టి కిరణ్ కుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు చినమనగొండ శివకుమార్, యల్లంపల్లి సుబ్బారావు, గ్రామ ప్రముఖులతో పాటు డి. ఏడుకొండలు, ప్రిన్సిపాల్ సునీత, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గొబ్బూరు లో ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 15): పెద్దారవీడు మండలం గొబ్బురు గ్రామంలో ప్లాస్టిక్ నిషేధిత అవగాహన గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సభ కు సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా ఈఓఆర్డీ జ్ఞాన సుందర్ రాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తటిపర్తి వెంకట సుధాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు,సచివాలయం సిబంది పాల్గొన్నారు. గ్రామ సభ ను ఉద్దేశించి జ్ఞాన సుందర్ రాజు మాట్లాడుతూ ఈ రోజు మనం ఎదుర్కొంటున్న అతి పెద్ద ముప్పు కాలుష్యం అని,విసర్జిత పదార్థాల ద్వారా గ్రామాల్లో ఉత్పత్తయేయ వ్యర్థాలకు చాలా వరకు ప్లాస్టిక్ బాధ్యత వహిస్తుందని అన్నారు. గత కొన్నేళ్లుగా ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ప్లాస్టిక్‌ను చట్టం ద్వారా నియంత్రించినప్పటికీ, ఆచరణలో అది ప్రభావవంతంగా ఉంటుందా అనే సందేహం ఉంది. దీనివల్ల కలిగే పర్యావరణ సమస్యలను మనం సీరియస్‌గా తీసుకోకపోతే, సమస్య మరింత తీవ్రమవుతుందని చెప్పారు.ప్లాస్టిక్ అంటే మృదువైనది.. ఉపయోగించడానికి సులభంగా ఉంటుంది. ప్లాస్టిక్ అనేది రాయి, బంకమట్టి, కలప, లోహం వంటి సహజ నిర్మాణ సామగ్రి జాబితాకు జోడించిన జాతి అయినప్పటికీ, దీని ప్రకృతి విరుద్ధ లక్షణాలు ముప్పు తెస్తునాయి. అనేక రోజువారీ పదార్థాల తయారీలో ఉపయోగించే ప్లాస్టిక్‌లు సాధారణంగా ప్రకృతికి సంబంధించిన జీవరసాయన ప్రక్రియలకు లోబడి ఉండవు. ఇది పర్యావరణ కాలుష్యానికి కారణమవుతుంది.

ప్రారంభ ప్లాస్టిక్‌లు సహజ పదార్థాల నుండి రసాయనికంగా అభివృద్ధి చేయడం జరిగింది. కానీ, ఇప్పుడు ప్లాస్టిక్ ప్రధాన భాగం పాలిమరైజేషన్ ప్రక్రియ ద్వారా కృత్రిమంగా సృష్టించబడిన రసాయన గొలుసులతో తయారు అవుతోంది. రసాయన కూర్పు, భౌతిక లక్షణాలలో తేడా ఉన్న బహుళ పాలిమర్‌లను అవసరమైన విధంగా కలపవచ్చు. వీటిలో ప్లాస్టిసైజర్లు, యాంటీఆక్సిడెంట్లు, ఫిల్లర్లు, రంగులు, అనేక ఇతర రసాయనాలు ఉన్నాయి.

## ప్లాస్టిక్ సంచుల వల్ల పర్యావరణ ప్రభావం ఉంటుంది

విపరీతంగా ప్లాస్టిక్ సంచుల వినియోగం వ్యర్థాల నిర్మూలన వ్యవస్థను మరింత దెబ్బతీసింది. ప్లాస్టిక్ సంచుల తయారీలో ఉపయోగించే రసాయనాలు మురుగునీటి ప్రవాహాన్ని నిరోధించి భూగర్భ జలాలను కలుషితం చేయడానికి దారితీస్తుంది.

## ప్లాస్టిక్ కోసం ప్రత్యామ్నాయాలు

ప్లాస్టిక్ సంచులకు బదులు నార, గుడ్డ సంచులు వేయాలి. దానికి ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. కాగితపు సంచులను తయారు చేయడం పరిమిత వృక్షసంపద నాశనానికి దారితీస్తుంది. సహజసిద్ధంగా కుళ్లిపోయే ప్లాస్టిక్‌ను సేంద్రియ పదార్థంగా అభివృద్ధి చేసేందుకు పరిశోధనలు జరుగుతున్నాయి.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లేదా డిస్పోజబుల్ ప్లాస్టిక్ అనేది డిస్పోజబుల్ ప్లాస్టిక్. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లో ప్లాస్టిక్ సంచులు, స్ట్రాస్, కాఫీ మరియు టీ కలపడానికి ఉపయోగించే చిన్న ముక్కలు, నీటి సీసాలు మరియు ఆహారం మరియు శీతల పానీయాలను చుట్టడానికి ఉపయోగించే ప్లాస్టిక్ ఉన్నాయి. ప్రపంచం ప్రతి సంవత్సరం దాదాపు 300 మిలియన్ టన్నుల ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేస్తుందని అంచనా. వీటిలో సగం ఒకే ఉపయోగం కోసం వాడతారు. తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర , హిమాచల్ ప్రదేశ్‌లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించారు.ప్లాస్టిక్ ఆహారంలో కలిసిపోయే రసాయనాలను కలిగి ఉన్నందున,ఆహారాన్ని చుట్టడానికి లేదా నిల్వ చేయడానికి ఉపయోగించే ప్లాస్టిక్‌లను చాలా జాగ్రత్తగా ఎంచుకోవాలి. ఏ ఇతర పదార్థాలను జోడించని స్వచ్ఛమైన పాలిమర్లు దీనికి ఆమోదయోగ్యమైనవి. ఇప్పుడు మైక్రోవేవ్ వంట బాగా ప్రాచుర్యం పొందింది, ప్లాస్టిక్ వంట పాత్రలు కూడా పరిశీలనలో ఉన్నాయి.

ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్‌ల మాదిరిగానే, ప్లాస్టిక్‌లకు ప్యాక్ చేసి హ్యాండిల్ చేయాల్సిన కఠినమైన అవసరాలు ఉన్నాయి. అదనంగా, అనేక ఇతర పరిస్థితులు సిరంజిలు, చేతి తొడుగులు, ఇతర పరికరాలు వంటి అనేక రోజువారీ వైద్య వస్తువులకు వర్తిస్తాయి. చుట్టడం, స్వల్పకాలిక నిల్వ కోసం ఉపయోగపడే ఈ ప్యాకేజింగ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు త్వరలో ట్రాష్ , ట్రాష్ డబ్బాల్లో పేరుకుపోతాయి అని తెలియచేశారు..

### గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ

ప్లాస్టిక్ ... మన నిత్య జీవితంలో భాగమైపోయింది. బకెట్లు, డబ్బాలు, సంచులు... ఇలా ఇంట్లో ఏ మూల చూసినా కచ్చితంగా ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ కనిపిస్తూనే ఉంటుంది. అయితే ప్లాస్టిక్ వస్తువుల కన్నా ప్లాస్టిక్ సంచుల వాడకవేం ప్రమాదం. పలుచగా ఉండే ఈ ప్లాస్టిక్ సంచులను అతిగా వాడి,ఎక్కడ పడితే అక్కడ పడేయడం, వీటిని రీసైకిల్ చేసే అవకాశం లేకపోవడం వల్ల భవిష్యత్తులో పెను ప్రమాదమే ఎదురవుతుందని పర్యావరణ హితులు భయపడుతున్నారు. ప్లాస్టిక్ అనే పదం ప్లాస్టికో అనే గ్రీకుపదం నుంచి పుట్టింది. దీనిని మొదటిసారి అలెగ్జాండర్ పార్క్స్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త తయారు చేశాడు. దీనిని క్రూడ్ ఆయిల్ తో తయారుచేస్తారు. అంటే ముడి చమురు అన్నమాట. దీనిని సుమారు 400 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వరకు బాగా వేడి చేస్తారు. అందులో దొరికే 'నాఫ్తా' అనే పదార్థాన్ని తిరిగి 800 డిగ్రీల వరకు వేడి చేసి, తరవాత మళ్లీ 200 డిగ్రీల ఉష్ణోగ్రతకు చల్లారుస్తారు. ఇలా చేసినప్పుడు శక్తిమంతమైన 'పాలిమర్స్ 'అనే అణుగొలుసులు ఏర్పడతాయి. ఈ పాలిమర్లకు వివిధ రసాయనాలను కలపడం ద్వారా 'ప్లాస్టిక్ పదార్థాలు' తయారవుతాయి. ప్రపంచ వ్యాప్తంగా సుమారు వంద మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. ప్రాథమికంగా ప్లాస్టిక్ హానికరమైనది కాదు. కానీ ప్లాస్టిక్ సంచుల తయారీ విషయానికి వచ్చేసరికి మాత్రం ప్రమాదకరమైన రసాయనరంగులు, ప్లాస్టిసైజర్లు కలుపుతున్నారు. రసాయన రంగుల్లో ఆరోగ్యానికి హాని చేసే కాడ్మియం, సీసం వంటివి ఉన్నాయి. ఇవి భూమిలో కలిసిపోవు. సరికదా భూసారాన్ని కూడా నాశనం చేస్తాయి. వాటిని జంతువులు అనారోగ్యాల బారిన పడుతున్నాయి. ప్రతి ఏడాది రెండు మిలియన్ల పక్షులు, సముద్ర జీవులు కేవలం ప్లాస్టిక్ సంచుల వల్లే చనిపోతున్నాయి. అందుకే ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిషేదించడం మంచిది. వాటి స్థానంలో జనపనార సంచుల్ వాడకాన్ని పెంచాలి.ప్రత్యేక ఇంజనీరింగ్ ప్లాస్టిక్స్ నిర్దిష్ట లక్షణాల నుండి సాపేక్షంగా స్వతంత్రంగా ఉంటాయి. చౌకైన ప్రామాణిక ప్లాస్రికూకలిల్నిన్నిన్ ఖరీదైనవి. ఇవి పూర్తిగా లేదా పాక్షికంగా లోడ్ మోసే వస్తువులను నిర్మించడానికి అవసరమైన బలం, దృఢత్వం, ప్రభావ నిరోధక లక్షణాలు కలిగి ఉంటాయి. థర్మోప్లాస్టిక్స్ సాధారణంగా ప్యాకింగ్ కోసం ఉపయోగిస్తారు ఘన ద్రవాలను ప్యాక్ చేయడానికి, నిల్వ చేయడానికి అనేక రకాల ప్లాస్టిక్ ఉత్పత్తులు ఉన్నాయి.

ఆధునిక మానవుడి మార్కెట్ సంస్కృతి అతన్ని ప్లాస్టిక్ భీభత్సానికి బానిస చేసింది. దీని భయానకతను తెలుసుకుందాం. ప్లాస్టిక్ వందల సంవత్సరాలుగా నాశనం కాదు. మట్టి పైన పేరుకుపోయిన ప్లాస్టిక్ అది మట్టిలో పాతుకుపోకుండా నిరోధిస్తుంది. మట్టిలోకి నీరు ఇంకిపోకుండా నిరోధిస్తుంది. ప్రవాహాలలో జమ చేయడం ద్వారా నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. నిలిచిన నీటిలో దోమలు వృద్ధి చెందుతాయి. నీటి కాలుష్యానికి బాటలు వేస్తున్నారు. ప్లాస్టిక్‌ను కాల్చడం వల్ల ఉత్పత్తయ్యే డయాక్సిన్ అనే విషపదార్థం ప్రాణాంతక వ్యాధులను ఆహ్వానిస్తోంది. ఈ ఈ గ్రామ సభలో పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడి వర్కర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 15): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, పట్టణంలోని ఆయన స్వగృహం వద్ద పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించారు. చీద లక్ష్మీ నారాయణకు రు. 50,000,దొడ్డేటిపల్లి రామమూర్తికి రు. 1,50,214,గుట్టమల్ల ఆదినారాయణకు రు. 30,000,గౌడపేరు భాస్కర్ కు రు. 20,000,కేసరి లక్ష్మి (కేసరి సాయికుమార్ రెడ్డి కి) రు. 1,36,345లు,దుంప చెన్నమ్మ కు రు. 95,317,ముంగమూరి చిన్న గంగయ్య కు రు. 1,53,484 వెన్నపూస కోటేశ్వరరావుకు రు. 1,21,656,భోగిరెడ్డి చిన్న రత్తమ్మకు రు. 1,28,984,కుంచాల అభిరామ్ ( కుంచాల అలేఖ్య కు) రు. 30,600,చాబోలు లక్ష్మమ్మకు రు. 70,000,మంగమూరి వరలక్ష్మి (సునీల్ జాకల్ కు) రు. 1,89,847,బొల్లినేని సుహాసిని కి రు. 1,15,639,బైసాని ఉమా వరలక్ష్మి కి రు. 1,94,581,ద్రోణాదుల కృష్ణయ్య కు రు. 57,741,సాగంరెడ్డి చిన్న రాములకు రు. 7,00,000,కాకర్ల వెంకట లక్ష్మమ్మకు రు. 2,25,000, గొట్టిముక్కల నారాయణకు రు. 2,50,000 అందచేశారు. రీయింబర్స్మెంట్ అమౌంట్(15) 15,44,408,యల్ఓసి (3) : 11,75,000,మొత్తం గా 27,19,408 రూపాయల చెక్కులు అందించారు.

## సంకల్ప్ - మెగా జాబ్ మేళా ప్రచార గోడపత్రిక ఆవిష్కరణ



అగ్నిన్యూస్,ఒంగోలు(మార్చి15): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 19న ఒంగోలు శ్రీ హర్షిని డిగ్రీ కాలేజ్ , నందు50 కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో నిర్వహించబోతున్న సంకల్ప్ – మెగా జాబ్ మేళా కార్యక్రమం యొక్క ప్రచార గోడపత్రికలను కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమం నకు ఒంగోలు నియోజకవర్గం జిల్లాలోని పదవ తరగతి నుంచి పీజీ వరకు చదివిన 18 సంవత్సరముల నుంచి 30 సంవత్సరముల మధ్య గల నిరుద్యోగ యువతీ యువకులు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జయ రవితేజ యాదవ్ తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు జీతం 12,000 నుంచి 35,000 వరకు ఇవ్వబడుతుందని, అదేవిధంగా జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా వెబ్సైట్ లింక్ నైపుణ్యం.ఏపి.జిఓవి.ఐఎన్ నందు రిజిస్టర్ చేసుకోవాలని, మరిన్ని వివరములకుఈ విద్యాసాగర్ 7989244381, ఎస్ కే భాష 9963005209 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జే రవితేజ యాదవ్, ఏపీఎస్ఎస్ డిసి ఎం.శ్రీను, ఏపీ ఎస్ డి ఓ, ఏపీ ఎస్ ఎస్ డి సి షేక్ ఈస్ భాష, ప్లేస్మెంట్ ఆఫీసర్, ఏపీ ఎస్ ఎస్ డి సి ఇ .శ్రీనివాసచారి, హెచ్ ఆర్ అండ్ ఎం ఐ ఎస్, ఏపీ ఎస్ ఎస్ డి సి కే సాయిప్రణీత, ఎన్ టి ఓ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్, కంభం (మార్చి 15): ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో కంభం పట్టణంలో ఎంజి బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇఫ్తార్ విందు'లో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సమన్వయ కర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపవాస ప్రార్ధనలు ఫలించి సమాజానికి మంచి జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వెంకట స్వామి జయంతి సందర్భంగా అన్నదానం







అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 15): మండలంలోని కొండేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, మాజీ ఎయంసీ డైరెక్టర్ స్వర్గీయ పరిశినేని వెంకటస్వామి జయంతి సందర్భంగా శనివారం పట్టణం లోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెంకటస్వామి ఫిబ్రవరి నెలలో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతి తర్వాత వచ్చిన మొదటి జన్మదిన సందర్భంగా కుటుంబ సభ్యులు, వికలాంగుల పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి కుమారుడు ఆంజనేయులు, కుమార్తెలు అనూష,కీర్తి, మేన అల్లుళ్ళు ఆంజనేయులు, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

RK అగ్నిన్యూస్ The Power Of Truth
16 ఆదివారం , మార్చి 2025

# 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం



- జిల్లాలో 183 పరీక్షా కేంద్రాలు
- 29,602 మంది విద్యార్థులు
- 9 ఫ్లయింగ్ స్క్వాడ్లు
- హాల్ టికెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం
- డిఈఓ కిరణ్ కుమార్

(అగ్ని ప్రతినిధి,ఒంగోలు)

జిల్లాలో ఈ నెల 17నుంచి ప్రారంభమవుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ తెలిపారు. జిల్లాలోని 618 పాఠశాలల నుంచి మొత్తం 20,602 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు.వారిలో 95శాతం మంది ఇంగ్లీష్ మీడియం విద్యార్థులని చెప్పారు. పరీక్షకు 28,176 మంది ఇంగ్లీషు మీడియం, 1,428 మంది తెలుగు మీడియం,ముగ్గురు ఉర్దూ మీడియం విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. కేవలం 100 మంది మాత్రమే ఒక సారి ఫెయిలైన విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, వారిలో బాలురు 14994 మంది,బాలికలు 14,808 మంది ఉన్నారని ఆయన తెలిపారు.విద్యార్థులకు అందుబాటులో ఉండేలా మొత్తం 183 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటిలో 6 పరీక్షా కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి వాటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలను నో ఫోన్ జోన్లుగా ప్రకటించామన్నారు. పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లను అనుమతించరని, పరీక్షా కేంద్రాల చీఫ్ల, ఇన్విజిలేటర్లు,పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహించేవారు సెల్ పోన్లు తీసుకురా కూడదు అని తెలిపారు. స్క్వాడ్ అధికారులు, ఇతర అధికారులు పరీక్షా కేంద్రాలు తనిఖీ,పరిశీల తమ ఫోన్లను తమ వాహనాల్లోనే ఉంచి పరీక్షా కేంద్రాలలోకి రావాలని ఆయన అన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అను మతించరని, స్మార్ట్ వాచ్లు, డిజిటల్ వాచ్లు, లాప్ టాప్లు, ట్యాబులు, కెమెరాలు, బ్లూటూత్ డివైజ్ లు, ఇయర్ ఫోన్లు, ఇయర్ ప్యాడ్లను పరీక్షా కేంద్రాల లోకి తీసుకురా కూడదన్నారు. ఉదయం 9:30 నుంచి 12.45 గంటల వరకు జరుగుతుందని, విద్యార్థులు అర్ధగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత ఉదయం 9 గంటల నుంచి పరీక్షా కేంద్రాల లోకి అనుమతిస్తారని, బాలికలను క్షుణ్ణంగా తనిఖీ చేసేందుకు సచివాలయాల్లోని మహిళా పోలీసులను కేంద్రాల వద్ద ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.పరీక్షలలో కాపీయింగ్ను అరికట్టేందుకు 9 ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశామని ,అన్ని పరీక్షా కేంద్రాల పరిదిలో 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు పరీక్షా కేంద్రాలు పరిధిలోని జిరాక్స్ సెంటర్లు, ఇంట ర్నెట్ సెంటర్లను మూసివేస్తారన్నారు. పరీక్షల నిర్వహణను పరిశీలించేందుకు విద్యాశాఖ అదనపు డైరెక్టర్ ఏ.వి.సుబ్బారెడ్డిని రాష్ట్ర పరిశీలకులుగా నియమించారని, పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు సెట్-1, సెట్-2 లను పోలీస్ స్టేషన్లలోని స్ట్రాంగ్ రూములలో భద్రపరిచినట్లు చెప్పారు. పరీక్షల అధికారులు, సిబ్బంది అందరికీ ఇప్పటికే నియామకపు ఉత్తర్వులు అందజేశామన్నారు.

## ప్రత్యేక నిఘా

పరీక్షల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక నిఘాను పెట్టింది. నిర్వహణను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సైతం జిల్లాకు వచ్చి ఇతర జిల్లా అధికారులతో నేరుగా పరీక్షల నిర్వహ ణపై సమీక్ష నిర్వహించి డైర సమన్వయంతో పనిచేయా లని ఆదేశాలు జారీ చేశారని, మాస్ కాపీయింగ్ కు సహకరించినా, ప్రోత్సహించినా యాక్ట్ 25 ప్రకారం కఠిన చర్యలుంటాయని డిఈఓ కిరణ్ కుమార్ తెలిపారు. నేర తీవ్రతను బట్టి జైలు శిక్ష నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తారన్నారు.

# శ్రీ వెంకటేశ్వర ఐటిఐ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్






అగ్ని న్యూస్,గిద్దలూరు(మార్చి 15):

స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమము లో భాగముగా శనివారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఐటిఐ నందు ఐటిఐ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ మద్దికట్ల దివాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు నిషేధంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది.అనంతరం గిద్దలూరు పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. చుట్టుపక్కల రోడ్లు క్లీన్ గాఉంచుకొని మరుగుదొడ్లు శుభ్రపరుచుకొని చెట్లు ప్రతి ఒక్క విద్యార్థి మరియు విద్యార్థినిలు చెట్లు నాటవలనని చెప్పినారు. అనంతరం విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమనందు చైర్ పర్సన్ మద్దికేట్ల మాధవి, కాలేజీ సిబ్బంది విద్యార్థి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)